క్లుప్తంగా

అల్లూరు వాసికి జాతీయ పురస్కారం


కొమ్మి ఆశీర్వాదం

అల్లూరు: విశ్వకర్మ సేవా ట్రస్ట్ ఏటా అందించే జాతీయ పురస్కారాల్లో భాగంగా అల్లూరు మండలం నార్త్ మోపూర్‌కు చెందిన కొమ్మి ఆశీర్వాదం సామాజిక సేవారత్న బిరుదు జాతీయ పురస్కారాన్ని సెప్టెంబరు 10వ తేదీన అందుకోనున్నారు. విజయవాడలో జరిగే కార్యక్రమంలో పురస్కారాన్ని అందించనున్నట్లు అందుకోనున్నట్లు ట్రస్టు అధినేతలు మాచవరం గౌరి శంకాచార్యు, బ్రహ్మచారీలు ఈ మేరకు తెలియజేశారు. 15 ఏళ్లుగా ఆయన చేస్తున్న సామాజిక సేవలు, కరోనా సమయంలో అందించిన సేవలకు ఈ పురస్కారాన్ని ఇవ్వనున్నట్లు తెలియజేశారు.

గ్రామాల అభివృద్ధికి సహకరించండి


మాట్లాడుతున్న ఎంపీపీ అనూరాధ

కొండాపురం: గ్రామాల అభివృద్ధికి సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పంచాయతీ అధికారులు సహకరించాలని ఎంపీపీ బొడ్డు అనూరాధ కోరారు. శుక్రవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఎంపీపీ మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు అధికారుల దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. మండల అభివృద్ధికి అందరూ సహకరించాలన్నారు. పంచాయతీ ఎన్నికల కోడ్ అమల్లో ఉండడంతో సమావేశం సాదాసీదాగా జరిగింది. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ షేక్ హుస్సేన్, ఎంపీడీఓ బ్రహ్మయ్య, పీఆర్ ఏఈ శ్రీనివాసులు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ జిలానీబాషా, మండలంలోని పలు శాఖల అధికారులు, కార్యదర్శులు, ఈఓపీఆర్డీ శేషసాయి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత విద్యుత్‌ను సద్వినియోగం చేసుకోవాలి


విలేకరులతో మాట్లాడుతున్న డీఈ జనార్దన్

ఉదయగిరి: ఎస్సీ, ఎస్టీ వర్గాలకు ప్రభుత్వం అందజేస్తున్న ఉచిత విద్యుత్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆత్మకూరు ట్రాన్స్‌కో డీఈ జనార్దన్ కోరారు. ఆయన శుక్రవారం ఉదయగిరి ట్రాన్స్‌కో ఏఈ కార్యాలయాన్ని సందర్శించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఉదయగిరి మండలంలో 34 కాలనీల్లో 19 బృందాలతో ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నామన్నారు. మీటరు వినియోగించి వాడుతున్నారా లేక అనధికారికంగా విద్యుత్ వాడుతున్నారా? అనే విషయాలను ఈ బృందాలు గుర్తిస్తాయన్నారు.విద్యుత్ మీటర్లు లేని ఎస్సీ, ఎస్టీ వర్గాలకు రూ.50లకే రూ.70 దరఖాస్తు ఫీజుతో విద్యుత్ కనెక్షన్ మంజూరు చేయడం జరుగుతుందన్నారు. వారికి నెలకు 200 యూనిట్ల వరకు ఉచితం అన్నారు. అనధికారికంగా విద్యుత్ వాడితే కేసులు నమోదు చేస్తామన్నారు. ఆయన వెంట సిబ్బంది ఉన్నారు.

వైభవంగా మాతమ్మ జాతర

- పాలబిందెలతో మహిళల గ్రామోత్సవం


పాల బిందెలతో గ్రామోత్సవంలో భక్తులు

ఆత్మకూరు: పట్టణంలోని అరుంధతీపాళెంలో మాతమ్మ జాతర శుక్రవారం వైభవంగా ప్రారంభమైంది. మూడు రోజుల పాటు నిర్వహించే జాతరలో భాగంగా తొలి రోజు అమ్మ వారికి సామూహిక పాలాభిషేకం చేయడం ఆనవాయితీ. సంప్రదాయం మేరకు పట్టణంలోని చెరువు సమీపంలోని గంగమ్మ ఆలయం నుంచి పాలబిందెలతో మహిళలు ఊరేగింపుగా మాతమ్మ దేవాలయానికి చేరుకున్నారు. గ్రామోత్సవం మేళతాళాలు డప్పువాయిద్యాలతో అట్టహాసంగా నిర్వహించారు. మహిళలు మాతమ్మ మూలవిరాట్‌కు పాలాభిషేకం చేశారు. శని, ఆదివారాల్లో కుంకుమ పూజలు, పాలపొంగళ్ల నైవేద్యాల సమర్పణ జరగనుందని నిర్వాహకులు తెలిపారు. భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఆత్మకూరు: పట్టణంలోని ఎల్ఆర్‌పల్లి, క్రిస్టియన్‌పేట విద్యుత్ సబ్‌స్టేషన్ల పరిధిలోని ప్రాంతాల్లో మరమ్మతుల దృష్ట్యా శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్‌శాఖ డీఈ కార్యాలయ అధికారులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు, నూతన విద్యుత్ స్తంభాల ఏర్పాటు, దెబ్బతిన్న విద్యుత్ వైర్ల స్థానంలో నూతన తీగల ఏర్పాటు తదితర మరమ్మతు పనులు నిర్వహించనున్నట్లు, వినియోగదారులు సహకరించాలని అధికారులు కోరారు.

చంద్రబాబు ప్రజా ద్రోహి

- ఉదయగిరి సమన్వయకర్త రాజగోపాల్‌రెడ్డి



మాట్లాడుతున్న ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి

ఆత్మకూరురూరల్ (మర్రిపాడు): చంద్రబాబు ప్రజా ద్రోహి అని, 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసినా ప్రజలకు తాను చేసిన మేలును చెప్పుకునేందుకు ఏ ఒక్క పథకం లేకపోవడం సిగ్గు చేటని ఉదయగిరి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి దుయ్యబట్టారు. మర్రిపాడు మండలం బ్రాహ్మణపల్లిలోని మేకపాటి నివాసంలో శుక్రవారం ఉదయగిరి నియోజకవర్గ స్థాయి జేసీఎస్ కన్వీనర్లు, సచివాలయ కన్వీనర్లు తదితరులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ అఖండ విజయం సాధించిన సందర్భంగా యనమల రామకృష్ణుడు చేసిన ప్రకటన టీడీపీ పని తీరుకు దర్పణం పడుతుందన్నారు. టీడీపీ అధికారం నుంచి దిగిపోయే నాటికి రూ.100 కోట్లు మాత్రమే నిల్వ ఉందన్నారు. ఆర్థిక సంక్షోభంలో ఉన్న రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వరసగా రెండేళ్లు ప్రపంచాన్ని కుదిపేసిన కరోనా మహమ్మారితో మరింత ఇబ్బందులు పడ్డారన్నారు. అయినప్పటికీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను, తాను చెప్పిన పథకాలతో పాటు చెప్పని పథకాలను కూడా అమలు చేసి దేశానికే ఆదర్శంగా నిలిచారని గుర్తు చేశారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు కోసం ప్రతిపక్షాలతో పాటు పచ్చమీడియా అనేక కుట్రలు, కుతంత్రాలకు పాల్పడుతోందని వారి కుయుక్తులను సమర్థవంతంగా ఎదుర్కొని ఎన్నికల యుద్ధంలో అఖండ విజయం సాధిద్దామని పిలుపునిచ్చారు. జగన్ పాలనకు అన్ని రాష్ట్రాలు జేజేలు పలుకుతుంటే పచ్చ మీడియాను అడ్డుపెట్టుకుని ప్రతిపక్షం చేస్తున్న విమర్శలు ప్రజల్లో వారి స్థాయిని దిగజార్చాయన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న పథకాలు ఇకపై ఎవరూ ఇవ్వలేరని, రాష్ట్రానికి ఆయన కోరుకున్నంత కాలం ముఖ్యమంత్రిగా ఉండాలని ప్రజలు అభిప్రాయపడుతున్నారన్నారు. జేసీఎస్ రీజనల్ కోఆర్డినేటర్ పుత్తా శివశంకర్ రెడ్డి మాట్లాడుతూ రాజకీయాల్లోకి అడుగుపెట్టిన వెంటనే జగన్‌మోహన్‌రెడ్డిని అణచి వేయడానికి టీడీపీతో సహా అన్ని రాజకీయ పక్షాలు ఏకమై ఆయనపై అక్రమ కేసులు బనాయించారని చెక్కుచెదరని విశ్వాసంతో పాదయాత్ర చేపట్టి ప్రజల అభిమానంతో అఖండ విజయం సాధించారన్నారు. రాష్ట్రంలో 8 లక్షల మంది జగనన్న సచివాలయ సైన్యం ఉందని, వీరంతా రానున్న ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేయాలన్నారు. ఇటీవల జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 92 లక్షల మందికి ఉచితంగా ధ్రువీకరణ పత్రాలు అందించామన్నారు. జేసీఎస్ బాధ్యతలు నిర్వహిస్తున్న వారికి వైఎస్సార్‌సీపీ ఖర్చుతో రూ.10 లక్షల ప్రమాద బీమా అమలు చేస్తుందన్నారు. ఉదయగిరి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ పరిశీలకులు కొడవలూరు ధనుంజయ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ అత్యంత బలంగా ఉందని, అయితే క్షేత్రస్థాయిలో నాయకుల మధ్య అపోహలు, అభిప్రాయ భేదాలు ఉన్నాయని, రానున్న ఎన్నికల నాటికి పరిష్కరించుకోవాల్సిందన్నారు. తన దృష్టికి పార్టీ నాయకులు ఎలాంటి సమస్యలు తెచ్చినా రాజగోపాల్‌రెడ్డితో చర్చించి ఆయా సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అంతిమంగా ఉదయగిరిలో రాజారెడ్డి గెలుపు రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రెండోసారి ప్రభుత్వం ఏర్పాటు చేయడమే ధ్యేయంగా ప్రతి కార్యకర్త పనిచేయాలన్నారు. కార్యక్రమంలో జేసీఎస్ జిల్లా కో ఆర్డినేటర్ పర్లపాటి మహేష్, మేకపాటి అభినవ్ రెడ్డి, మండలాలకు చెందిన ఆండ్రా బాలగురవారెడ్డి, గాజుల తాజుద్దీన్, జలదంకి జెడ్పీటీసీ శివలీల, పాలూరి మాల్యాద్రిరెడ్డి, పాలవెల్లి మాలకొండారెడ్డి, మద్దూరు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి, కాటం రవీంద్రారెడ్డి, గంగాధర్ రెడ్డి, వివిధ మండలాలకు చెందిన జేసీఎస్ కోఆర్డినేటర్, సచివాలయ కన్వీనర్లు, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, సొసైటీ అధ్యక్షులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

15 వేల రైతు కుటుంబాలకు మేలు


ఏటూరులో సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి

- సచివాలయం పరిధిలో రూ.12.72 కోట్ల సంక్షేమ ఫలాలు, అభివృద్ధి
- ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి

చేజర్ల: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత రెవెన్యూ వ్యవస్థలో తీసుకున్న చర్యలతో ఆత్మకూరు నియోజకవర్గంలో సుమారు 15 వేల రైతు కుటుంబాలకు మేలు జరిగిందని ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని ఏటూరు సచివాలయ పరిధిలో గాలిపాళెం, ఏటూరు గ్రామాల్లో ఎమ్మెల్యే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యేకు నాయకులు, ప్రజా ప్రతినిధులు ఘనస్వాగతం పలికారు. తొలుత రామాలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం ప్రతి గడపకు వెళ్లి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేద ప్రజల ఆర్థికాభివృద్ధి కోసం అందజేసిన సంక్షేమ పథకాలను వివరిస్తూ బుక్‌లెట్లను అందజేశారు. ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ ఆత్మకూరు నియోజకవర్గంలో 93 సచివాలయాలు ఉండగా 72 సచివాలయాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ప్రతి గడపలో ప్రజలు ఎంతో అభిమానం చూపిస్తూ ముఖ్యమంత్రి పాలనపై ప్రశంసలు కురిపిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి కుటుంబాన్ని కలుసుకునే అదృష్టం లభించిందని, అదే సమయంలో గ్రామీణ ప్రాంతాల్లో స్థానికంగా ఉన్న సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. ఏటూరు సచివాలయం పరిధిలో ఇప్పటి వరకు సంక్షేమం, అభివృద్ధి పనులకు రూ.12.72 కోట్లు ఖర్చు చేసినట్లు వివరించారు. గత ప్రభుత్వం హయాంలో ఈ సచివాలయం పరిధిలోని గ్రామాలకు రూ.కోటి కంటే తక్కువ నిధులు ఖర్చు చేసిందన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మండలంలో ఇప్పటి వరకు రూ.160 కోట్ల వరకు నిధులు మంజూరు చేశామన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో చుక్కల భూములకు సంబంధించి రెండో విడతలో నిషేధిత జాబితా నుంచి తొలగించేందుకు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామన్నారు. నవరత్నాల పథకాలతో ప్రతి కుటుంబానికి సంక్షేమ అందిస్తున్నారన్నారు. అనంతరం ఏటూరులో అధునాతన వసతులతో నిర్మించిన సచివాలయ భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. పొదుపు మహిళల సమస్యలను పరిష్కరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పీర్ల పార్థసారథి ఎంపీపీ తూమాటి విజయ భాస్కర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ తిరుపతినాయుడు, మండల సొసైటీ అధ్యక్షుడు బి వీరరాఘవరెడ్డి, జేసీఎస్ కోఆర్డినేటర్ పి గంగాధర్‌రెడ్డి, సర్పంచ్ వజ్రమ్మ, ఎంపీటీసీ చెంచులక్ష్మమ్మ, వైఎస్సార్‌సీపీ నాయకులు తేళ్ల శేఖర్‌రెడ్డి, రఘురామిరెడ్డి, దయాకర్‌రెడ్డి, కొమ్మి సిద్ధుల నాయుడు, రవీంద్ర నాయుడు, ఆనంద్‌రెడ్డి, తహసీల్దార్ విజయ్, ఇన్‌చార్జి ఎంపీడీఓ విజయలిత, సుజన, సుబ్బరత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రావణ శుక్రవార పూజలు


ఆత్మకూరు: రజత ఆభరణాలతో కన్యకాపరమేశ్వరి అమ్మవారు

ఉదయగిరి: మండలంలోని పలు ఆలయాల్లో శుక్రవారం మహిళలు నిజ శ్రావణ మాస తొలి శుక్రవార పూజలు నిర్వహించారు. మహిళలు వేకువజాము నుండే సమీపంలోని ఆలయాలకు చేరుకుని స్వామి వార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నోములు నోచుకుని ఒకరికొకరు వాయనాలు ఇచ్చి పుచ్చుకున్నారు. భక్తులతో ఆలయాల్లో రద్దీ ఏర్పడింది.

వరికుంటపాడు: మండలంలోని పలు ఆలయాల్లో శ్రావణమాసం తొలి శుక్రవారం విశేష పూజలు నిర్వహించారు. మహిళలు ఆలయాలకు వెళ్లి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు స్వామి వార్లను ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శనమిచ్చారు. మహిళలు ఇళ్ల వద్ద నోములు నోచుకున్నారు.

ఆత్మకూరు: పట్టణంలోని కన్యకాపరమేశ్వరి, శివాలయంలోని అన్నపూర్ణా దేవి ఆలయాల్లో శుక్రవా రం మహిళలు భక్తి శ్రద్ధలతో శ్రావణ మాస పూజలు నిర్వహించారు. కన్యకాపరమేశ్వరి ఆలయంలో ఆలయ అర్చకులు మహిళలతో సామూహికంగా లలిత సహస్రనామావళితో కుంకుమ పూజలు చే యించారు. కన్యకాపరమేశ్వరి అమ్మ వారికి రజిత ఆభరణాలతో అలంకరణ చేశారు. కలశ స్థాపన అనంతరం మహిళలతో కుంకుమ పూజలు చేయించారు. అన్నపూర్ణాదేవి ఆలయంలో అమ్మ వారికి అర్చకులు శివకుమార్‌శర్మ ఖడ్గమాల పూజలు నిర్వహించారు. పలువురు మహిళలు శుక్రవారం రాహుకాలం సమయంలో నిమ్మపండు దీపాలు వెలిగించి రాహుకాల పూజలు నిర్వహించారు.

సంగం: సంగం శివాలయంలో శ్రావణమాసం ప్రారంభ మొదటి శుక్రవారం సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు ఉదయం నుండే ఆలయాలకు చేరుకుని భక్తి శ్రద్ధలతో దీపాలు వెలిగించారు. అమ్మ వారికి నవావరణ పూజలు నిర్వహించారు.

రెవెన్యూ సమస్యలపై అశ్రద్ధ తగదు

- కలెక్టరేట్‌లో కావలి నియోజకవర్గ సమీక్ష


కలెక్టర్, జేసీల సమీక్షలో ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి

నెల్లూరు(దర్గామిట్ట) : రెవెన్యూ సమస్యలపై అశ్రద్ధ తగదని, వేగవంతంగా పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎం.హరినారాయణన్ నియోజకవర్గ అధికారులను ఆదేశించారు. నగరంలోని కలెక్టర్ చాంబర్‌లో కావలి నియోజకవర్గంలో రెవెన్యూ సమస్యలపై ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, జేసీ కూర్మనాథ్, ఆర్డీఓ శీనానాయక్ సమక్షంలో శుక్రవారం కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామిరెడ్డి నియోజకవర్గంలోని రెవెన్యూ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ నియోజకవర్గంలో భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమంలో ఎమ్మెల్యే దృష్టికి వచ్చిన సమస్యలను, రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకొచ్చినప్పుడు సత్వరమే స్పందించి పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. గ్రామస్థాయిలోనే సమస్యలు పరిష్కరించే విధంగా వీఆర్వోలు, సర్వేయర్లకు తగిన ఆదేశాలు ఇవ్వాలని తహసీల్దార్లకు సూచించారు. అసైన్‌మెంట్ భూములకు సంబంధించి భూమి మీద ఉన్న వారికి నిబంధనల ప్రకారం పట్టాదారు పాసుపుస్తకాలు ఇవ్వాలన్నారు. చుక్కల భూములను రెగ్యులరైజ్ చేసిన తరువాత నోషనల్ ఖాతా ఉంటే వాటికి సంబంధించిన ప్రతిపాదనలు ఈనెల 25లోగా పంపాలని సూచించారు. భూములకు సంబంధించిన కోర్టు కేసులుంటే ప్రభుత్వ ప్లీడర్ సహకారంతో కౌంటర్ దాఖలు చేయాలన్నారు.

వైద్యశాఖ నిర్లక్ష్యానికి పరాకాష్ట


చిలకపాడు ఆరోగ్య ఉప కేంద్రంలో గుట్టలుగా పారబోసిన ప్రభుత్వం సరఫరా చేసిన మందులు

ఆత్మకూరురూరల్ (మర్రిపాడు): మర్రిపాడు మండలం చిలకపాడు ఆరోగ్య ఉప కేంద్రంలో పని చేస్తున్న సిబ్బంది నిర్లక్ష్యానికి పరాకాష్టగా నిలిచిన ఘటన ఇది. ఎంఎల్‌హెచ్‌పీ పద్మప్రియతో పాటు ఏఎన్‌ఎంలు నాగమణి, రాజేశ్వరి, ఆశ కార్యకర్త కొక్కంటి రాధ ఈ ఆరోగ్య ఉప కేంద్రంలో విధులు నిర్వహిస్తున్నారు. అయితే వీరు ప్రజలకు అందుబాటులో ఉండి ఆరోగ్య సేవలు అందించడం లేదని విమర్శలు ఉన్నాయి. దీనికి తోడు కేంద్రానికి సమీపంలోనే ప్రభుత్వం సరఫరా చేసిన వివిధ రకాల మందులను గుట్టలుగా పోసి తగులబెట్టే ప్రయత్నం చేశారు. వీటిలో కొన్ని ప్యాకింగ్ కూడా విప్పకుండానే పారవేయడం స్థానికులు గుర్తించి సోషల్ మీడియా మాధ్యమాల ద్వారా శుక్రవారం వైరల్ చేశారు. ఈ విషయమై మర్రిపాడు పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ కల్పనను వివరణ కోరగా తన దృష్టికి అందిన సమాచారాన్ని ఉన్నతాధికారులకు నివేదిక పంపుతామన్నారు. కృష్ణాపురం పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ వంశీ మాట్లాడుతూ పారవేసిన మందులు గడువు తేదీ పూర్తయినట్లు భావిస్తున్నామని, పూర్తి వివరాలను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు.

దశాబ్దాల సమస్యకు పరిష్కారం



ఆత్మకూరురూరల్(మర్రిపాడు): మర్రిపాడు మండలం బూదవాడ పాత ఊరులో 70 కుటుంబాలు దశాబ్దాలుగా ఎదుర్కొంటున్న సమస్యను ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి పరిష్కరించారు. గ్రామంలోని ఎంపీపీ స్కూల్ నుంచి పాతూరు వరకు రాకపోకలకు సరైన దారి వసతి లేక 30 ఏళ్లుగా స్థానిక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆత్మకూరు ఉప ఎన్నికల సందర్భంగా మేకపాటి విక్రమ్‌రెడ్డి ఈ ప్రాంతంలో సిమెంట్ రోడ్డు వేయిస్తానని స్థానిక ప్రజలకు హామీ ఇచ్చారు. ఆ ప్రకారం నిధులు మంజూరు చేయించి సిమెంట్ రోడ్డు నిర్మాణం చేపట్టారు. మూడు దశాబ్దాల సమస్యను శాశ్వతంగా పరిష్కరించిన ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డికి బూదవాడ సచివాలయ కన్వీనర్ కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, ఉప సర్పంచ్ సిరిగిరి ఈశ్వర్‌రెడ్డి, బూదవాడ పంచాయతీ వైఎస్సార్‌సీపీ నాయకులు భేరి రామ్మోహన్ రెడ్డి, శివ సాయి కుమార్ రాజు, చింతగుంట రామకృష్ణారెడ్డి, యేసుతోక వెంకటయ్య, గడి లక్ష్మయ్య, అబ్దుల్లా, మాధవ రెడ్డి తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.

నేడే ఎల్ఆర్ అగ్రహారం సర్పంచ్ స్థానానికి పోలింగ్

- పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన డీపీఓ


ఎల్ఆర్ అగ్రహారంలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న డీపీఓ సుస్మితారెడ్డి

జలదంకి: మండలంలోని ఎల్ఆర్ అగ్రహారం సర్పంచ్ స్థానానికి శనివారం పోలింగ్ నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో పోలింగ్ కేంద్రాలను జిల్లా పంచాయతీ అధికారిణి సుస్మితారెడ్డి శుక్రవారం పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల వద్ద వసతులు సక్రమంగా ఉండేలా చూసుకోవాలని పంచాయతీ కార్యదర్శి రామకృష్ణారెడ్డికి సూచించారు. డీపీఓ మాట్లాడుతూ ఎల్ఆర్ అగ్రహారం పంచాయతీ సర్పంచ్ స్థానానికి శనివారం 6 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ జరగనుందని, మొత్తం 1312 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని తెలిపారు. వేములపాడు పంచాయతీ 7వ వార్డుకు జరిగే ఎన్నికల్లో 137 మంది తమ ఓటు హక్కును వినియోగించుకుంటారని వివరించారు. ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ జరుగుతుందన్నారు. అనంతరం 2 గంటల నుంచి కౌంటింగ్ ప్రక్రియ సాగుతుందని, అనంతరం గెలిచిన అభ్యర్థులను ప్రకటిస్తామన్నారు. డీపీఓ జలదంకి 1, 2 సచివాలయాలను, బ్రాహ్మణక్రాక 1, 2 సచివాలయాలను తనిఖీ చేశారు. ఆమె సచివాలయ సిబ్బందికి పలు సూచనలు చేశారు. సచివాలయ సిబ్బంది సమయపాలన పాటిస్తూ ప్రభుత్వ లక్ష్యాలను సాధించాలన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీధర్‌బాబు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు పోలింగ్

కొండాపురం: మండలంలోని సాయిపేట పంచాయతీ 3వ వార్డుకు శనివారం ఎన్నిక జరగనుంది. ఈ వార్డులో 340 ఓట్లు ఉండగా ముగ్గురు అభ్యర్థులు పోటీలో ఉన్నారు. ఈ వార్డులో టీడీపీకి చెందిన ఇద్దరు అభ్యర్థులు పోటీ పడుతున్నారు. తాము టీడీపీ అభ్యర్థులమని ఆ వార్డు ఓటర్లను అడుగుతూ ప్రచారం చేసుకున్నారు. మండలంలోని శెట్టిపాళెం పంచాయతీ 6వ వార్డు, గానుగపెంట పంచాయతీలోని 7వ వార్డుకు సంబంధించి ఏకగ్రీవమయ్యాయి. సాయిపేటలో జరగనున్న ఉప ఎన్నిక వార్డు పోలింగ్ వద్ద కొండాపురం ఎస్సై ఖాజావలి పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

వాహనచోదకులు నిబంధనలు పాటించాలి

- కావలి డీఎస్పీ వెంకటరమణ


జలదంకి పోలీస్‌స్టేషన్లో ఆటోడ్రైవర్లు, ద్విచక్ర వాహనదారులకు కౌన్సెలింగ్ ఇస్తున్న కావలి డీఎస్పీ వెంకటరమణ

జలదంకి: వాహనచోదకులు తప్పకుండా నిబంధనలు పాటించాలని కావలి డీఎస్పీ వెంకటరమణ తెలిపారు. శుక్రవారం జలదంకి పోలీస్‌స్టేషన్లో ఆటో డ్రైవర్లు, ద్విచక్ర వాహనదారులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. డీఎస్పీ మాట్లాడుతూ వాహనదారులు మద్యం తాగి వాహనాలు నడుపరాదన్నారు. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడొద్దని వారికి సూచించారు. ఆటోడ్రైవర్లు అన్ని ధ్రువపత్రాలను కలిగి ఉండడంతో పాటు ఇన్సూరెన్స్‌ను కలిగి ఉండాలన్నారు. పరిమితికి మించి ఆటోల్లో ప్రయాణికులను ఎక్కిస్తే జరిమానాతో పాటు ఆటోను సీజ్ చేస్తామన్నారు. ద్విచక్రవాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలన్నారు. అనంతరం డీఎస్పీ జలదంకి మండలంలోని ఎల్ఆర్‌అగ్రహారం, వేములపాడులో పంచాయతీ ఉప ఎన్నికల పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఎన్నికల్లో ఓటర్లను ప్రలోభపరిస్తే కఠిన చర్యలు తప్పవని, అన్ని రాజకీయ పార్టీల వారిని హెచ్చరించారు. బూత్‌ల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు పాల్పడినా చర్యలు తప్పవన్నారు. ఎన్నికల్లో ప్రజలు పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కలిగిరి సీఐ మహమ్మద్ ఫిరోజ్, జలదంకి ఎస్సై పి. ఆదిలక్ష్మి, ఏఎస్‌ఐలు హరిబాబు, దేవదానం, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

విద్యుత్ అధికారుల విస్తృత తనిఖీలు


మాట్లాడుతున్న ఏపీఎస్‌పీడీసీఎల్ విజిలెన్స్ ఈఈ జగదీష్

ఆత్మకూరురూరల్(మర్రిపాడు): మర్రిపాడు మండలంలోని అన్ని గ్రామాల్లో శుక్రవారం విద్యుత్ అధికారులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఏకకాలంలో 28 బృందాలు మండలంలోని ఎస్సీ కాలనీలు, ఇతర నివాస ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టారు. ఏపీఎస్‌పీడీసీఎల్ విజిలెన్స్ ఈఈ జగదీష్, బుచ్చిరెడ్డిపాళెం డీఈఈ శ్రీనివాసులు, నార్త్‌రాజుపాళెం డీఈఈ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ తనిఖీల్లో కొన్ని చోట్ల విద్యుత్ మీటర్లు లేకుండా చౌర్యానికి పాల్పడుతున్నట్లు గుర్తించారు. అనంతరం మర్రిపాడు విద్యుత్ సబ్‌స్టేషన్‌లో విజిలెన్స్ ఈఈ జగదీష్ తమ శాఖ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎస్సీ కుటుంబాలకు 200 యూనిట్‌ల వరకు ప్రభుత్వం ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తుందన్నారు. అయితే కచ్చితంగా ప్రతి ఒక్కరు తమ గృహాలకు విద్యుత్ మీటర్లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. కేసులు నమోదైన వారికి ప్రభుత్వం ద్వారా అందిస్తున్న ప్రోత్సాహకాలు ఆగిపోతాయనే విషయం ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. విద్యుత్ సిబ్బంది ప్రజల నుంచి వచ్చే విద్యుత్ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మర్రిపాడు విద్యుత్‌శాఖ ఏఈ రామచంద్రయ్య, పలువురు లైన్ ఇన్‌స్పెక్టర్లు, లైన్‌మెన్లు తదితరులు పాల్గొన్నారు.

దర్గా పరిసరాల్లో ఆక్రమణల తొలగింపు


ఆక్రమణలను తొలగిస్తున్న దృశ్యం

అనుమసముద్రంపేట: పవిత్ర పుణ్యక్షేత్రం హజరత్ ఖాజానాయబ్ రసూల్ దర్గా ప్రధాన రహదారిలో శుక్రవారం అధికారులు ఆక్రమణలను తొలగించారు. కొద్ది రోజుల నుంచి వ్యాపారస్తులకు ఎన్నో సార్లు నోటీసులు జారీ చేసినప్పటికీ ఎవరూ స్పందించకపోవడంతో పంచాయతీ అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో శుక్రవారం ఉదయం నుంచే ఆక్రమణల తొలగింపునకు అధికారులు శ్రీకారం చుట్టారు. తొలగించే సమయంలో కొంత మంది వ్యాపారస్తులు అడ్డుపడేందుకు ప్రయత్నించారు. సీఐ రవినాయక్, ఎస్సై నరేష్ పోలీసు బందోబస్తును ఏర్పాటు చేసి వ్యాపారస్తులను హెచ్చరించారు. కొందరు వ్యాపారస్తులు కొద్ది రోజులు సమయం కావాలని కోరినప్పటికీ అధికారులు స్పందించలేదు. ఇప్పటికే చాలా సమయం ఇచ్చామని, ముందుగానే సమాచారం ఇచ్చామని తెలిపారు. వచ్చే గంధమహోత్సవం నాటికి రోడ్లు వెడల్పు చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని అధికారులు తెలిపారు. ప్రస్తుతం రోడ్డు 18 అడుగుల వెడల్పు ఉండడం వల్ల వాహనాలు సైతం దర్గా రోడ్లలో వెళ్లేందుకు కష్టంగా ఉందన్నారు. శుక్రవారం ఎట్టకేలకు అధికారులు రోడ్లను వెడల్పు చేసేందుకు కసరత్తు ప్రారంభించారు.

ఉచిత రక్త గ్రూపు నిర్ధారణ పరీక్షలు



నలందలో ఉచిత రక్త గ్రూపు నిర్ధారణ పరీక్షలు

కావలి: రెడ్‌క్రాస్ రక్త కేంద్రం సహకారంతో కావలి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక నలంద ఇంగ్లిష్ పాఠశాలలో విద్యార్థులకు శుక్రవారం రక్త గ్రూపు నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు చెన్నంశెట్టి దినేష్ మాట్లాడుతూ విద్యార్థుల్లో రక్తదానంపై అవగాహన కల్పించేందుకు 10 వేల బ్లడ్ గ్రూపింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. రోటరీ క్లబ్ రీజినల్ కో ఆర్డినేటర్ డాక్టర్ మాధవరెడ్డి మాట్లాడుతూ రక్తానికి ప్రత్యామ్నాయం లేదని, మనిషికి మనిషే రక్తం ఇవ్వాలన్నారు. రక్తం రక్తదానంపై విద్యార్థి దశలోనే అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్, రొటేరియన్ మహ్మద్ వసీమ్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఘనంగా సత్కరించారు. రెండు వందల మంది విద్యార్థులకు గ్రూపు నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రొటేరియన్‌లు గోపీకృష్ణ, ఓరుగంటి వెంకటేశ్వర్లు, పొబ్బా సాయి విఠల్, మొగల్ సలీంబేగ్, జె.మల్లికార్జున రావు, రెడ్‌క్రాస్, నలంద సిబ్బంది పాల్గొన్నారు.

నిబంధనలు పాటించకపోతే చర్యలు


ఆటోడ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్న సీఐ, ఎస్సై

ఉదయగిరి: ఆటో డ్రైవర్లు నిబంధనలు పాటించాలని, ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వి.గిరిబాబు హెచ్చరించారు. ఆయన శుక్రవారం మండలంలోని ఆటోడ్రైవర్లకు స్టేషన్ ఆవరణలో అవగాహనా కల్పించారు. ఆయన మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు డ్రైవింగ్ లైసెన్స్, వాహన ధ్రువపత్రాలు తప్పనిసరిగా కలిగి ఉండాలన్నారు. యూనిఫాం వేసుకుని నడపాలన్నారు. ఆటోల్లో ఫోకస్ లైట్లు, సౌండ్ బాక్స్‌లు ఉంటే వెంటనే తొలగించాలన్నారు. సోమవారం నుంచి ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తామన్నారు. సామర్థ్యానికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దని, మితిమీరిన వేగంతో వెళ్లొద్దని హెచ్చరించారు. ఆటోల్లో ఎక్కే మహిళలతో మర్యాద పూర్వకంగా వ్యవహరించాలన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపితే రూ.10 వేలు జరిమానా విధించడంతో పోలీస్ కేసు నమోదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కర్నాటి ఇంద్రసేనారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.